www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## భాజపా ఎన్నికపై వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు

**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):**

పార్టీ నియమావళి ప్రకారం భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. అర్హులుగా ఉన్న వారికి నామినేషన్ వేయడానికి పార్టీ అవకాశం ఇచ్చిందని చెప్పారు. ఎన్నికపై మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి లోపం లేకుండా ఎన్నిక ప్రక్రియ నిర్వహిస్తున్నారని, పది మంది సభ్యులు ప్రాతిపాదించిన తర్వాతే నామినేషన్ వేస్తారని తెలిపారు. మంగళవారం ఉదయం వేద కన్వెన్షన్‌లో అధ్యక్ష ఎన్నిక ప్రకటన ఉంటుందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు.

**రాజాసింగ్ ఆరోపణల్లో వాస్తవం లేదు: రాణిరుద్రమ**

రాజాసింగ్ క్రమశిక్షణ రాహిత్యం పరాకాష్టకు చేరిందని, ఆయన ఆరోపణల్లో వాస్తవం లేదని భాజపా అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు లేఖ పంపాలన్నారు. భాజపాకి వ్యక్తుల కంటే పార్టీనే ముఖ్యమని చెప్పారు. పార్టీ అధ్యక్షులకు ఇచ్చిన రాజీనామా లేఖను జాతీయ అధ్యక్షుడికి పంపుతున్నట్లు తెలిపారు.



సంపుటి: 01 | సంచిక: 102 | హైదరాబాద్ | మంగళవారం | 01-07-2025 | పేజీలు: 04 | వెల 2/-

# పాశమైలారంలో పేలిన రియాక్టర్..

## 12 మంది కార్మికులు మృతి

ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు

పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్

శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!



2

## మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ..!

## బీజేపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్..

**అధ్యక్షుడిని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవాలని డిమాండ్**

**అధిష్టానం ఒకరి పేరు ఖరారు చేసిందన్న ప్రచారంపై స్పందన**

**నావాడు, నీవాడు అంటే పార్టీకి నష్టమని వ్యాఖ్య**




3

## రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారన్న హరీశ్ రావు

13 నెలలుగా భవనాల అద్దె చెల్లించడం లేదని మండిపాటు

విద్యార్థులు చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తున్నారని ఆవేదన



3

## పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో భారీ పేలుడు ఘటన

సిగాచీ రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్

ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం, అధికారులకు ఆదేశాలు



2

## ప్రధాని మోదీ విదేశీ పర్యటన..

- జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- దశాబ్దాల తర్వాత ఘనా, ట్రినిడాడ్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం



2

# ఏటీఎం సర్కారుపై విచారణేది?

డిల్లీలో కాంగ్రెస్‌తో కుస్తీ.. రాష్ట్రంలో రేవంత్‌తో దోస్తీ

అందుకే విచారణపై బీజేపీ సర్కారు వెనుకడుగు

అడుగడుగునా తెలంగాణకు కేంద్రం అన్యాయం

పసుపు బోర్డుకు పైసా ఇవ్వకుండా రిబ్బన్ కటింగా?

బోర్డు కార్యాలయాన్ని ఎన్నిసార్లు ప్రారంభిస్తరు?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



2

## బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ..

సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..!

బీజేపీ బీసీ వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్న మంత్రి పొన్నం

అధ్యక్ష పదవికి బీసీ నేతను అడ్డుకున్నారంటూ తీవ్ర ఆరోపణ

రాజా సింగ్ రాజీనామాతో బీజేపీపై కాంగ్రెస్ విమర్శలు


బీజేపీ ఒక ఫ్యూడల్ పార్టీ అని పొన్నం ఘాటు వ్యాఖ్యలు



2

## మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ..! బీజేపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్..

- అధ్యక్షుడిని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవాలని డిమాండ్
- అధిష్టానం ఒకరి పేరు ఖరారు చేసిందన్న ప్రచారంపై స్పందన
- నావాడు, నీవాడు అంటే పార్టీకి నష్టమని వ్యాఖ్య



**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):**


తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకం వ్యవహారంపై ఆ పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ రాష్ట్ర సారథిని అధిష్టానం నామినేట్ చేయడం సరికాదని, అంతర్గత ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ఇలా నావాళ్లు, నీవాళ్లు అంటూ నియామకాలు చేపడితే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్టానం ఇప్పటికే ఒక వ్యక్తి పేరును ఖరారు చేసినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోందని రాజాసింగ్ తెలిపారు. ఈ పద్ధతిని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. "పార్టీ అధ్యక్షుడిని బూత్ స్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ముఖ్య నేతల వరకు అందరూ ఓటు వేసి ఎన్నుకోవాలి. అలా కాకుండా ఒకరిద్దరు కూర్చొని నిర్ణయాలు తీసుకుంటే క్షేత్రస్థాయిలో కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయి" అని అభిప్రాయపడ్డారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలన్న లక్ష్యం నెరవేరాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం చాలా అవసరమని ఆయన స్పష్టం చేశారు. "నావాడు, నీవాడు అనే ధోరణితో పదవులు ఇచ్చుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం తప్పదు. తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలంటే అధ్యక్ష పదవికి కచ్చితంగా ఎన్నిక నిర్వహించాలి" అని తేల్చిచెప్పారు. అధ్యక్షుడి నియామకంపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో కొత్త చర్చకు దారితీశాయి.

## రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారన్న హరీశ్ రావు
- 13 నెలలుగా భవనాల అద్దె చెల్లించడం లేదని మండిపాటు
- విద్యార్థులు చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తున్నారని ఆవేదన



**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను, ముఖ్యంగా గురుకులాలను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆదర్శంగా నిలిచిన గురుకులాల పరిస్థితి నేడు దయనీయంగా మారిందని, ప్రభుత్వ ఉదాసీనత వల్ల లక్షలాది మంది బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తోందని ఆయన ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు.

గురుకులాలకు ఆహార పదార్థాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఈ ఏడాది జనవరి నుంచి బిల్లులు చెల్లించడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. దీనివల్ల ఇప్పటికే కోడిగుడ్లు, మాంసం, అరటిపండ్ల సరఫరా నిలిచిపోయిందని గుర్తుచేశారు. జులై 1 నుంచి అన్ని రకాల సరఫరాలను నిలిపివేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరిస్తున్నారని, ఇది విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు, గత 13 నెలలుగా గురుకుల భవనాలకు సంబంధించిన అద్దె బకాయిలు పేరుకుపోయాయని హరీశ్ రావు తెలిపారు. సుమారు రూ. 450 కోట్లకు పైగా అద్దె చెల్లించకపోవడంతో, పలు ప్రాంతాల్లో భవన యజమానులు పాఠశాలలకు తాళాలు వేయడం మొదలుపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నా, విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్స్, స్కూల్ బ్యాగులు, బూట్లు వంటి కనీస సౌకర్యాలను కూడా ప్రభుత్వం ఇప్పటివరకు అందించలేదని ఆయన మండిపడ్డారు. చిన్నారులు పాత, చిరిగిన దుస్తులతో పాఠశాలలకు వస్తున్న దృశ్యాలు తనను కలిచివేశాయని చెప్పారు. కేసీఆర్ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ రెడ్డి పాలనలో ఇలా నిర్వీర్యం కావడం అత్యంత బాధాకరమని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటన..

- జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- దశాబ్దాల తర్వాత ఘనా, ట్రినిడాడ్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం



**న్యూఢిల్లీ జూన్ 30(సిద్దిపేట పవర్):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

**దశాబ్దాల తర్వాత కీలక దేశాల్లో పర్యటన**

విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

**అర్జెంటీనాతో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు**

అక్కడి నుంచి ప్రధాని నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు వెళ్తారు. జులై 4, 5 తేదీల్లో ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో మోదీ విస్తృతంగా చర్చిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు దృష్టి సారిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**బ్రిక్స్ సదస్సులో కీలకోపన్యాసం**

అర్జెంటీనా పర్యటన ముగిశాక, ప్రధాని మోదీ జులై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో పర్యటిస్తారు. రియో డి జనీరో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సు వినియోగం, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. చివరగా, జులై 9న నమీబియాకు చేరుకుని ఆ దేశంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధాని నమీబియా పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కూడా ఉందని సమాచారం.

# పాశమైలారంలో పేలిన రియాక్టర్..

- 12 మంది కార్మికులు మృతి
- ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు
- పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్
- శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!

**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 12కి చేరింది. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.

సోమవారం పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 7 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది.

**వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం**

సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది.

**సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్**

సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.



**పరిశ్రమల భద్రతపై త్వరలో కమిటీ**

పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ తెలిపారు. అధిక పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అన్ని విభాగాల అధికారులు సత్వరమే స్పందించారని, ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు.

# ఏటీఎం సర్కారుపై విచారణేది?

- ఢిల్లీలో కాంగ్రెస్‌తో కుస్తీ.. రాష్ట్రంలో రేవంత్‌తో దోస్తీ
- అందుకే విచారణపై బీజేపీ సర్కారు వెనుకడుగు
- అడుగడుగునా తెలంగాణకు కేంద్రం అన్యాయం
- పసుపు బోర్డుకు పైసా ఇవ్వకుండా రిబ్బన్ కటింగా?
- బోర్డు కార్యాలయాన్ని ఎన్నిసార్లు ప్రారంభిస్తరు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):**

రేవంత్ సర్కారు ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చిచెప్పిన హోంమంత్రి అమిత్‌షా ఈ విషయంపై ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐతో ఎంక్వైరీ చేయించేందుకు అడ్డొస్తున్నదేమిటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ఢిల్లీ కాంగ్రెస్‌తో కుస్తీ పడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌తో దోస్తీ చేయడంలోని ఆంతర్యమేమిటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని ఆదివారం ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

**అప్పుడు మోదీ..ఇప్పుడు షా**

గతంలో ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారని, కానీ దర్యాప్తు మాత్రం మరిచిపోయారని కేటీఆర్ ఎద్దేవాచేశారు. ఇప్పుడు ఇదే తరహాలో అమిత్‌షా రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తున్నదని విమర్శలు గుప్పించి.. విచారణకు ఆదేశించకపోవడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవాచేశారు. ‘ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా తెలంగాణకు వచ్చి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనాన్ని లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతుంటే కండ్లప్పగించి చూస్తారా? కాంగ్రెస్‌కు అడ్డుకట్ట వేయడం చేతగాదా?’ అని ప్రశ్నల వర్షం కురిపించారు.

**కాళేశ్వరంపై బురదజల్లడమెందుకు?**

ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డులు తిరగరాసి పంజాబ్‌ను తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలవడంలో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరంపై అమిత్‌షా బురదజల్లడం దురదృష్టకరమని కేటీఆర్ పేర్కొన్నారు. ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ మంజూరు చేయకుండా అన్యాయం చేసిన ఘనత బీజేపీకే దక్కిందని మండిపడ్డారు.

**రిబ్బన్ కట్ చేస్తే ఏం ప్రయోజనం?**

‘బడ్జెట్‌లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా దగా చేసిన కేంద్రం.. బోర్డు ఆఫీసుకు రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేమిటి? కనీసం సొంత భవనం కూడా నిర్మించకుండా కేసీఆర్ హయాంలో కట్టిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు పెట్టడం సమంజసమేనా? అసలు పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?’ అని కేటీఆర్ నిలదీశారు. గత జనవరి 14న కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్‌గోయల్ నిజామాబాద్‌లోని ఓ హోటల్‌లో వర్చువల్‌గా ప్రారంభించారని, మళ్లీ ఇప్పుడు అమిత్ షా ప్రారంభించడం వల్ల కలిగే మేలు ఏమిటో అర్థంకావడంలేదని ఎద్దేవాచేశారు.

**తెలంగాణ హక్కులను కాలరాస్తున్న కేంద్రం**

ఏపీలోని టీడీపీ సర్కారు చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు నదుల అనుసంధానం ముసుగులో కేంద్రం బంగారు బాటలు వేస్తూ తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తున్నదని కేటీఆర్ నిప్పులు చెరిగారు. విభజన చట్ట ప్రకారం అడవి బిడ్డలకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి పాతరేయడం, హైదరాబాద్ రూపురేఖలు మార్చే ఐటీఐఆర్‌ను రద్దు చేయడం తెలంగాణ ప్రజలకు చేసిన ద్రోహం కాదా? అని నిలదీశారు. పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని, ఈ కంపెనీ నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాలకు స్వస్తిపలికి, వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా? అని నిలదీశారు. అడుగడుగునా తెలంగాణకు దగా చేస్తున్న బీజేపీని ప్రజలు నమ్మబోరని, ఆ పార్టీ ఏనాడూ అధికారంలోకి రాబోదని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించే బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నందిగం బాబి.

**ఏలూరు జిల్లా,జూన్ 30(సిద్దిపేట పవర్):**

ఏలూరు పార్లమెంట్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్టీ కార్యాలయం లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మరియు టొబాకో & పామ్ ఆయిల్ రైతులు తో మీటింగ్ ని దగ్గర ఉండి పరిశీలిస్తున్న చింతలపూడి నియోజక వర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్ (బాబీ).




## పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

- సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో భారీ పేలుడు ఘటన
- సిగాచీ రసాయన పరిశ్రమలోపేలిన రియాక్టర్
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం, అధికారులకు ఆదేశాలు



**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):**

సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే... పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఈ పెను విస్ఫోటనానికి ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుని భయానక వాతావరణం నెలకొంది.

ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. వీరిలో ఐదుగురు ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మరికొందరు కార్మికులు గాయపడినట్లు సమాచారం.

**సీఎం రేవంత్ రెడ్డి స్పందన**

పాశమైలారం పేలుడు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ..

- సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..!
- బీజేపీ బీసీ వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్న మంత్రి పొన్నం
- అధ్యక్ష పదవికి బీసీ నేతను అడ్డుకున్నారంటూ తీవ్ర ఆరోపణ
- రాజా సింగ్ రాజీనామాతో బీజేపీపై కాంగ్రెస్ విమర్శలు
- బీజేపీ ఒక ఫ్యూడల్ పార్టీ అని పొన్నం ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్ జూన్ 30(సిద్దిపేట పవర్):** బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేక వైఖరిని స్పష్టంగా బయటపెట్టుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ, ఆ పార్టీని ఒక ఫ్యూడల్ పార్టీగా అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన తన 'ఎక్స్' ఖాతా ద్వారా బీజేపీపై విమర్శలు చేశారు.

**బీసీ నేతను అడ్డుకున్నారు: పొన్నం**

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయడానికి ప్రయత్నిస్తే, ఆయనను నిరంకుశంగా అడ్డుకున్నారని పొన్నం ఆరోపించారు. నామినేషన్‌కు మద్దతు తెలిపిన వారిని సైతం భయభ్రాంతులకు గురిచేయడం బీజేపీ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు.

"ముగ్గురు బీసీ ఎంపీలు, ఎందరో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ, బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వడానికి బీజేపీకి మనసొప్పలేదు. గతంలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి, కనీసం శాసనసభా పక్ష నేతగా కూడా అవకాశం ఇవ్వలేదు" అని పొన్నం విమర్శించారు. బీజేపీలో బీసీలకు ఎప్పటికీ న్యాయం జరగదని, ఆ పార్టీ నేతలే ఈ విషయంపై వాపోతున్నారని, దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెబుతుందని ఆయన ప్రశ్నించారు.

**రాజా సింగ్ రాజీనామాతో రాజుకున్న వివాదం**

సోమవారం జరిగిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే రాజా సింగ్ తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అయితే, తన అనుచరులను బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఆయన పార్టీకి తన రాజీనామాను ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఆ పార్టీలోని కొందరు పెద్దలకే ఇష్టం లేదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

**సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం**

సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ముఖ్యమంత్రి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి అయితే, పీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేతకు అవకాశం కల్పించామని గుర్తుచేశారు. "మేము కుల గణన చేపట్టి, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశాం. కానీ బీజేపీ మాత్రం బీసీల గొంతు కోస్తోంది" అని ఆయన విమర్శించారు. గతంలో బీసీ నేత బండి సంజయ్‌ను కీలకమైన ఎన్నికల సమయంలో అధ్యక్ష పదవి నుంచి తొలగించిన విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల పక్షాన నిలుస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# రైతులకు కంది పంట విత్తనాల పంపిణీ

- గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి
- మండల వ్యవసాయ అధికారి యూ. వసంత రావు

జగదేవపూర్ కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కోసం ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్ పప్పు దినుసులు 2025 పథకం లో భాగంగా మండలానికి కేటాయించిన 8 కంది పంట 4 కిలోల సంచులను రైతు వేదికలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, వర్షాభావ పరిస్థితులను కూడా తట్టుకొని ఈ పంట దిగుబడి ఇస్తుందని అన్నారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కొరకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా రైతులకు చేయూతగా లార్గ్ 52 కంది రకం 100 శాతం రాయితీపై జరిగిందని అన్నారు. కంది పంట సాగు విషయంలో మెలకువలను పలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి కరుణాకర్ భాస్కర్ రెడ్డి బిక్షపతి నరసింహారెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సమత ఖలీల్ కృష్ణమూర్తి సాయి ప్రసన్న వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.






# పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

- దళిత నాయకుల దరఖాస్తు ఇస్తే కనీస మర్యాద ఇవ్వని ఎంపీడీవో రాంరెడ్డి
- అధికార పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలుగా మండల అధికారులు
- జులై 5న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో పేదలకు కాకుండా అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పోసాన్ పల్లి రాజు తెలిపారు. జగదేవపూర్ మండలం లో వున్నా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంది అన్నా ఉదాహరణ కు తిమ్మాపూర్ గ్రామం లో పోసాన్ పల్లి రమేష్ ఇల్లు లేక గత నాలుగు సంవత్సరాలు గా ప్రభుత్వ స్కూల్ లో ఉంటున్నాడు. అతనికి ఇల్లు రాలేదు మునిగడప గ్రామంలో దక్కాలి కులానికి చెందిన తిరుపతి అతని కుమారులు గుడిసెలలో జీవిస్తున్నారు. ఇలాంటి వారు గ్రామ సెక్రటరీలకు కనబడుటలేరా అని అన్నా కావాలని గ్రామ సెక్రటరీ లు అధికార పార్టీ నాయకులకు తాలోగ్గి గ్రామాల్లో కొంతమందిని కావాలని 3లో వేసి ఇండ్లు రాకుండా చేసినారని ఎందుకు ఇలా జరిగిందని అడిగితె మాకు తెలువదు అంత పైనుండి వచ్చినవి చెబుతున్నారు.ఎంపీడీఓ రాంరెడ్డికి విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఎంపీడీఓ క్షేత్ర స్థాయిలో జరిగిన విషయాలను తన దృష్టికి వచ్చిన వాటిని పటించుకోవడం లేదని వాపోయారు. అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న ఎంపీడీఓ ని సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. దళిత నాయకులు దరఖాస్తు ఇవ్వడానికి వెళ్తే కనీస మర్యాద ఇవ్వకుండా దళితుల పట్ల ఎంపీడీఓ వివక్షత చూపుతున్నారని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మండల వ్యాప్తంగా ఉన్న పేదలను సమీకరించి పోరాటం చేస్తామని అన్నారు. జులై 5న జగదేవపూర్ ఎంపీడీఓ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా కు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పీర్లపల్లి అధ్యక్షుడు అభి నర్సింలు గోపాలపూర్ అధ్యక్షులు మాసపాక కనకయ్య తదితరులు పాల్గొన్నారు.





# కొత్తతరహా మోసంలో సిద్దిపేట శ్రీచైతన్య

- అధిక ఫీజులు వసుళ్ళలోనంబర్ వన్
- అనుమతులు లేకుండా సిబిఎస్ సిలబస్ అని చెప్పి ప్రజలను మోసం చేస్తున్న చైతన్య స్కూల్
- సిబిఎస్ కి పర్మిషన్ లేదని స్టేట్ కి మారుకొమ్మన్నవైనం

**సిద్దిపేట పవర్:**

నాలుగైదు సంవత్సరాల క్రితమే సీబీఎస్ సిలబస్ బోధిస్తామని చెప్పి అడ్మిషన్లు తీసుకుని ఇప్పుడు తమకు పర్మిషన్ లేదని తమ పిల్లలను స్టేట్ సిలబస్ కు మార్చుకోవాలని చెప్పడం పట్ల సిద్దిపేట శ్రీ చైతన్య పాఠశాల ఎదుట విద్యార్థులు తల్లిదండ్రులు స్కూలు ఎదుట నిరసన తెలిపి మీడియాతో మాట్లాడారు.. సిబిఎస్ సిలబస్ విద్యా బోధన కోసం ఫీజులు వసూలు చేసి తీరా ఇప్పుడు తమకు సిబిఎస్ సిలబస్ కు అనుమతులు లేవని చెప్పడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.. ఈ విషయంపై డిఇఓ కు ఫిర్యాదు చేస్తామని అధికారులు విచారణ జరిపి తమ పిల్లలకు న్యాయం చేయాలని కోరారు.అలాగే అనుమతులు లేకుండా సిబిఎస్ సిలబస్ అని చెప్పి ప్రజలను మోసం చేస్తున్న చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..



# మృతురాలు కుటుంబానికి 50 కేజీ ల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

**చెక్కల మహేష్ కుమార్ ముదిరాజ్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**

జగదేవపూర్ మండలం లోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చిప్ప లక్ష్మి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వాళ్లది నిరుపేద కుటుంబం కనీసం దినవరం కూడా చేయలేని పరిస్థితి నెలకొంది ఆసరా కోసం ఎదురుచూస్తున్న క్రమంలో బి జీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన చెక్కల మహేష్ కుమార్ ముదిరాజ్ రియల్ ఎస్టేట్ కు విషయం తెలియడంతో వెంటనే స్పందించి బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం రూ.5 వేల గల నిత్య వసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంట్లో ఉన్న అన్నదమ్ములె పట్టించుకోవడం లేదు అలాంటి సమయంలో మానవత్వం చలించి బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచిన మహేష్ కుమార్ ముదిరాజ్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అనంతరం చెక్కల మహేష్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మనం ఎంత సంపాదిస్తున్నాము అనేది ముఖ్యం కాదు ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నామా లేదా అనేది ముఖ్యం అని చెప్పారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిద్దులు సుధాకర్ శ్రీరాం దశరథ శ్రీను నర్సింలు మహేందర్,బాల్ రాజు డ్రాక్టర్ నరేందర్ బాల్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మం పేరిట యాదవులను అవమానపరిచే బ్రాహ్మణ మనువాదులను తరిమికొట్టాల్సిందే..!

హిందూ పురాణాలను కథలుగా చెబుతున్న ఉత్తరప్రదేశ్ లోని యాదవ భాగవతులను బాపన మనువాదులు దాడి చేసి గుండు కొట్టించడం ధర్మం పేరిట కులద్వేషం చూపించడమే అవుతుంది. పైగా తాముతప్ప వాటిని ఎవరూ చదవకూడదని, చెప్పకూడదని చెప్పటం బ్రాహ్మణుల ధర్మమా అని వారికి వారు ప్రశ్నా వేసుకోవాల్సిన సందర్భం. అయినా యాదవులు హిందూపురాణాలు చదివితే బాపనోళ్లకు వచ్చిన నొప్పి ఏంటి.?

**యాదవులు హిందువులు కాదా..?**

గొల్లవారి ఇంట్లో పెరిగిన శ్రీకృష్ణుని ఇకనుంచి హిందూ దేవుళ్ళ వరుస నుండి వైదొలగిస్తారా..? ఈ చర్యని నిరసిస్తూ తెలంగాణ మోమిన్ పేట మండల గొల్ల కురుమలు ఇకనుండి పూజ, పెళ్లి కార్యక్రమాలకు బ్రాహ్మణులను పిలువ వద్దని చేసిన తీర్మానాన్ని స్వాగతిస్తూ అందరూ ఈ ఇలాంటి చైతన్యంతో ఉండాలని




ఇప్పటికైనా అగ్రకుల హిందువులు వేరు అణగారిన వర్గాల హిందువులు వేరని తేల్చాల్సిన సందర్భం.

**రచన**

**బాబు మహారాజ్**



# మాచాపురం బాల్ నర్సయ్య కు దళిత రత్న అవార్డు


**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

డా.బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి 2025 సందర్భంగా గత 30సం లుగా దళిత కళాకారుడిగా రచయితగా దళిత బహుజన ఉద్యమకారుడిగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం జాలిగామ గ్రామానికి చెందిన మాచపురం బాల్ నర్సయ్య కు దళితరత్న అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అంబేద్కర్ జయంతి ఉత్సవాల వర్కింగ్ ఛైర్మెన్ ఇటుక రాజు విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షులు కళానిధి డా. జి. మాస్టార్జీ, అంబెద్కర్ సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శ బొద్దాన అప్పారావు టి. వై. ఆర్. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తలకొక్కుల రాజు విశ్వజన కళామండలి జాతీయ ప్రధాన కార్యదర్శి యం.అనంతయ్య చేతులమీదుగా దళితరత్న అవార్డును అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అవార్డు కు తనను ఎంపికచేసిన ఇటుక రాజు, మాస్టార్జి, బొద్దాన అప్పారావు తలకొక్కుల రాజు, యం. అనంతయ్య కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాని ఆయన తెలిపారు.

# వర్షా లు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని డాక్టర్ హేమ్రాజ్ సింగ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ 30 ప్రతినిధి**

అన్నారు. జాగ్రత్తలు పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంటి పరిసరాల్లో నిలువ నీటిలో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వేడివేడి ఆహార పదార్థాలను తినడంతో పాటు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ఎవరికైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూచించారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య



సేవలు అందిస్తున్నామని ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. ఆసుపత్రిలో ఆయుష్మాన్ భారత్ ద్వారా అన్ని వ్యాధులకు ఆపరేషన్లు చేస్తున్నామని వెల్లడించారు.



# శేష జీవితాన్ని హాయిగా గడపాలి

- అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు జాలిగామ బాల మల్లయ్య, ఎస్బి ఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేటలో పని చేయడం జరిగింది. ఎడ్ల పవన్ కుమార్, ఏఎస్ఐ, కోహెడ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లా, సిద్దిపేట జిల్లాలో పని చేయడం జరిగింది. వుప్పల సత్యనారాయణ, ఏఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. అబ్దుల్ బాసిత్ ఏఆర్ ఎస్ఐ, సిఏఆర్ హెడ్ క్వార్టర్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పని చేయడం జరిగింది. వీరిని పోలీస్ కమిషనర్ అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణ లో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని సూచించారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ పల్లి రిజర్వాయర్ లోనికి నీరు విడుదల

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి జూన్ 30** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం లోని తపాస్ పల్లి రిజర్వాయర్ లోనికి గోదారి నీటిని విడుదల చేసి రైతుల్లో ఆశలు నింపారు. వర్షాకాలం వచ్చి నెల రోజులు కావస్తున్న వర్షాలు కురవకపోవడంతో నిరాశైలైన రైతుల్లో ఆశలు నింపారు



# మందు బాబులకు జరిమానా

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి రూ. 28,500 రూపాయల జరిమానా విధించినట్లు సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సిబ్బందితో కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో, రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 16 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరచగా విచారణ చేసి 16 మందికి రూ. 28, 500 వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.